క్లుప్తంగా

ఎంపీపీ పదవికి రాజీనామా



జేసీకి రాజీనామా పత్రం అందిస్తున్న చంద్రమ్మ

ఉరవకొండ: ఎంపీపీ చందా చంద్రమ్మ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని అనంతపురంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కు అందించారు. పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయ కర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజుతో కలసి చంద్రమ్మ రాజీనామా పత్రం జేసీకి అందజేశారు. ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతోనే పదవికి రాజీనామా చేశానన్నారు. ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

తక్షణ సాయం పంపిణీ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 18వ వార్డులో ఎస్.గోవిందు(40) అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు తక్షణ ఆర్థికసాయాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్లు డిష్ గోవిందు, వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షుడు మల్లికార్జున, సంయుక్త కార్యదర్శి పవన్‌కుమార్, సచివాలయ సిబ్బందితో కలిసి కౌన్సిలర్ బనాపురం మంజునాథ అందజేశారు. బీమా కింద మిగతా రూ.90 వేలు నామిని ఖాతాకు త్వరలో జమ అవుతుందన్నారు.

వైభవంగా జెండా ఊరేగింపు



మహబూబ్ సుబహాని జెండా ఊరేగిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక ఖిల్లా మసీదు సమీపంలో వెలసిన మహబూబ్ సుబహానీ జెండా కట్ట ఉరుసులో భాగంగా శనివారం స్వామి జెండా ఊరేగింపు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహబూబ్ సుబహానీ జెండా కట్ట వద్ద నుంచి విశేష పుష్పాలతో అలంకరించిన జెండాను మేళతాళాల మధ్య పట్టణంలో ఊరేగించారు. అనంతరం జెండా కట్ట వద్ద జెండాను ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

31న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్‌లో ఈ నెల 31న మధ్యాహ్నం 3.30 గంటలకు కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప శనివారం తెలిపారు. పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజా సమస్యలపై చర్చిస్తామన్నారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, విభాగాల వారిగా అధికారులు హాజరు కావాలన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



తహసీల్దార్ శ్రీధర్‌మూర్తి

ఉరవకొండ: తహసీల్దార్‌గా జీ శ్రీధర్‌మూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం అర్బన్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌మూర్తి బదిలీపై ఉరవకొండకు వచ్చారు. గతంలో ఇక్కడ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్ విధులు నిర్వహించేవారు. నూతన తహసీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు స్వాగతం పలికారు.

సన్మార్గంలో నడవండి



మాట్లాడుతున్న కమాండర్ అక్షయ్ మాథుర్

కూడేరు: ఎన్‌సీసీ క్యాడెట్స్ సన్మార్గంలో ముందుకు సాగుతూ మంచి పేరు తెచ్చుకోవాలని క్యాంప్ కమాండర్ కల్నల్ అక్షయ్ మాథుర్ పలుపునిచ్చారు. మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్‌సీసీ నగర్‌లో 10 రోజులు పాటు సాగిన 28వ ఆంధ్ర బెటాలియన్ సీఏటీసీ–9వ ఎన్‌సీసీ శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌సీసీ శిక్షణ క్యాడెట్ల జీవితానికి టర్నింగ్ పాయింట్ అవుతుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథాన్ని కొనసాగించాలన్నారు.సమాజసేవకు తోడ్పడాలని సూచించారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, పుట్టపర్తి జిల్లాలకు చెందిన 450 మంది క్యాడెట్లు శిక్షణ పొందారు. ఎన్‌సీసీ అధికారులు ఎస్ఎం కేకే సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు

- జయంతి వేడుకల్లో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



కళ్యాణదుర్గం: వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, పార్టీ నాయకులు



రాయదుర్గం: పైతోటలో వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు

కళ్యాణదుర్గం: వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడని...ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని శనివారం కళ్యాణదుర్గం పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు రుషులవుతారని అది వాల్మీకి మహర్షి జీవితంలో సార్థకమైందని గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని.. అందరూ ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, కౌన్సిలర్ లక్ష్మన్న, జెడ్పీటీసీ రాధాస్వామి, నాయకులు బిక్కి హరి, ఉమాపతి, గణేష్, రాము, రూప, హేమ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల గ్రామంలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం శుభపరిణామన్నారు. అనంతరం గ్రామానికి చెందిన వాల్మీకుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. అలాగే మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి కులస్తులు ఘనంగా నిర్వహించారు.



గుమ్మఘట్ట మండలం గొల్లపల్లిలో వాల్మీకి విగ్రహానికి పూజలు చేసిన దృశ్యం

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

ఉరవకొండ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అమృతరాజ్ ఇతర అధికారుల ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైస్ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, కమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, వెంకటేష్, రాకెట్ల అశోక్‌కుమార్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బసవరాజుల ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటంతో వాల్మీకులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నేతలు ఓబుళమ్మ, ముండాసు ఓబుళేసు, వ్యాసాపురం ఉలిగప్ప, జేసీబీ రామకృష్ణ,రాకెట్ల శీనా, పెద్దముష్టూరు వెంకటేష్, పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ తిప్పయ్య, పార్టీ యూత్ అధ్యక్షులు ధనరాజ్, వశికేరిమల్లి, కోఆప్షన్ సభ్యులు సలీం, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, ఈడిగప్రసాద్, వన్నూర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప:మండలంలోని దుద్దేకుంట గ్రామంలో శనివారం స్థానిక వాల్మీకి యువత ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంత్యుత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచ్ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు మీసేవ కుమార్, సంఘం నాయకులు ప్రభాకర్, భూసప్ప, రమేష్, ఎర్రిస్వామి, హనుమంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ, ఉద్దేహాళ్, నేమకల్లు, కృష్ణాపురం, కొలగానహళ్లి, గోనేహాళ్, హరేసముద్రం తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వరరెడ్డి, లోకేష్, రామకృష్ణ, ఆనంద్‌రెడ్డి, పరమేశ్వర, నుంకేష్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రం, గొల్లపల్లి గ్రామాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కణేకల్లు: మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నేసేపేట కాలనీలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మానవాళికి ఆదర్శం వాల్మీకి జీవితం

రాయదుర్గం: మహర్షి వాల్మీకి జీవితం మనవాళికి ఆదర్శమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద శనివారం వాల్మీకి జయంతి వేడుకలను పండుగలా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయనతో పాటు కాపు భారతి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, డి హీరేహాళ్, బొమ్మనహాళ్ మండల కన్వీనర్లు వాల్మీకి వన్నూర్‌స్వామి, వాల్మీకి రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలు వేసి శ్రద్ధంజలి ఘటించారు విప్‌మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో మాత్రమే బోయ/వాల్మీకుల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వాల్మీకులకు అగ్రస్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందన్నారు. వాల్మీకులను ఎదగనీకుండా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వెన్నుపోటు పొడిచి అడుగడుగునా అణగదొక్కారని విప్ కాపు ఆరోపించారు. బీజేపీ–టీడీపీ సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన కాలవ ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై చిత్తశుద్ధితో పోరాటం చేయలేక పోయడని దుయ్యబట్టారు.

ఘనంగా వాల్మీకి విగ్రహావిష్కరణ

పట్టణ పరిధిలోని పైతోటలో వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఊరంతా ఒకే సామాజిక వర్గం ఉండడంతో ఇంటింటా వాల్మీకి జయంతి వేడుకలు పండుగలా చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విప్ కాపు దంపతులు, పార్టీ నాయకులు స్థానిక కౌన్సిలర్ పైతోట సంజీవ ఆధ్వర్యంలో మహర్షి విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పించారు. అక్కడే ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, గుమ్మఘట్ట మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, జెడ్పీటీసీ పీ మహేష్, పొరాళ్ల శివ, మాజీ ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, బొమ్మనహాళ్ చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు హనుమంతరాయుడు, మల్లికార్జున, పవన్, భూపసముద్రం మంజునాథ, ఓబ నాగరాజు, కల్యాం సురేష్, సర్పంచ్ మల్లికార్జున, నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ మేకల శ్రీనివాసులు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, వేపరాళ్ల దిలవర్‌బాషా, కౌన్సిలర్లు, పార్టీ ఇన్‌చార్జులు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల వాల్మీకులు పాల్గొన్నారు.



వజ్రకరూరు మండలం కొనకొండ్లలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



ఉరవకొండ: ఎంపీడీఓ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



బెళుగుప్ప మండలం దుద్దేకుంటలో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న యువత



కంబదూరులో వాల్మీకి విగ్రహానికి పూజలు వేస్తున్న దృశ్యం



బొమ్మనహాళ్ మండలం గోవిందవాడలో వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కణేకల్లులో వాల్మీకి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

ఆధార్ శిబిరానికి విశేష స్పందన



ఆధార్ క్యాంపులో వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లి పెద్దతండా(రూపానాయక్‌తాండా) గ్రామంలో శని వారం ఏర్పాటు చేసిన ఆధార్ శిబిరానికి ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు కొర్రా శివాజీనాయక్ విజ్ఞప్తి మేరకు ప్రజల సౌకర్యార్థం అధికారులు ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఆధార్ నమోదు చేసుకోవడం , ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింక్ చేయడం, చిరునామా మార్పులు, చేర్పులు, బాల ఆధార్ తదితర సేవలు నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరం



తోటను పరిశీలిస్తున్న దృశ్యం

కుందుర్పి: ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరమని పీజీఎస్ కోఆర్డినేటర్ అశోక్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తమ్మయ్యదొడ్డి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న 39 మంది రైతుల పొలాలను పీజీఎస్‌లో నమోదు చేశారు. పీజీఎస్ సర్వే నిమిత్తం కడప సీఎస్ఏ నుంచి పీజీఎస్ కోఆర్డినేటర్ అశోక్ కుమార్ , ఏఎఫ్ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎర్రిస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఎటువంటి రసాయన మందులు వాడకుండా ప్రకృతి పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారని వారు ధ్రువీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి



రాయదుర్గం: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న విప్ దంపతులు, పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాసులు



కళ్యాణదుర్గం: శిబిరంలో రక్తదానం చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు, పోలీసులు

రాయదుర్గం: శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో శనివారం పోలీసు, రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్నిరెడ్‌క్రాస్ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి, కళ్యాణదుర్గం డీఎస్పీ బీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, అర్బన్ సీఐ లక్ష్మన్న, ఐదు మండలాల ఎస్ఐ, పోలీస్ సిబ్బందితో కలసి విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన డీఎస్పీ, ఎస్ఐ, సిబ్బంది, యువతను విప్ అభినందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీతో కలసి విప్ మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రాణాలు పాగొట్టుకున్న పోలీసు అమరవీరులను స్మరిస్తూ నివాళులర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవరెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, మాజీ కన్వీనర్ ముస్తాక్, డి హీరేహాళ్ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, పొరాళ్ల శివ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎస్ఐలు శివ, రంగడుయాదవ్, ప్రసాద్, సునీత, నాలుగు మండలాల అర్బన్ పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పోలీసుల సంస్మరణ దినోత్సం సందర్భంగా శనివారం రెడ్ క్రాస్ పర్యవేక్షణలో పోలీసులు రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు తోపాటు పలువురు పోలీసులు రక్తదానం చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ హరినాథ్, రూరల్ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐలు నాగమధు, సుధాకర్, యువరాజ్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'డోర్ డెలివరీ' సద్వినియోగం చేసుకోండి

కళ్యాణదుర్గం: ఏపీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీసులో పార్శిల్, డోర్ డెలివరీ మాసోత్సవాలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రామచంద్ర సూచించారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 26 నుంచి నవంబర్ 25 వరకూ మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా ఏపీఎస్ఆర్టీసీ కార్గో సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఏదైనా వస్తువులు 50 కిలోల బరువు వరకూ బుకింగ్ చేస్తే డోర్ డెలివరీ ద్వారా కొరియర్లను ఇంటి వద్దకు చేరుస్తామన్నారు. పార్శిల్ కౌంటర్ నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో డోర్ డెలివరీ సేవలు అందజేస్తామన్నారు.

'డిసెంబర్ వరకూ సాగు నీరు ఇవ్వాలి'

బొమ్మనహాళ్: హెచ్చెల్సీ ఆయకట్టుకు డిసెంబర్ వరకూ సాగు నీరు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున కోరారు. మండలంలోని ఉంతకల్లు వద్ద హెచ్చెల్సీని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 10వ తేదీ సాగు నీరు బంద్ చేస్తామని అధికారులు ఇప్పటికే ప్రకటించారన్నారు. హెచ్చెల్సీ ఆయకట్టు కింద 20 వేల ఎకరాల్లో పంటలు కోల్పోయే దుస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం తాలుకా కార్యదర్శి తిప్పేస్వామి, రైతు సంఘం అధ్యక్షుడు నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం ధనుంజయ, సీపీఐ నాయకులు రమేష్, నాగరాజు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి అవగాహన

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో ఎంపీడీఓ దాసానాయక్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య శ్రీ యాప్ డౌన్ లోడ్ చేయడం, ఈకేవైసీ , ఓటీఎస్ , ఆయుష్మాన్ భారత్ తదితర ప్రభుత్వ కార్యక్రమాల అమలులో మండలం చాలా వెనుకబడి ఉందన్నారు. అందరూ సమన్వయంతో పనిచేయాలనిఆయన సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం లీలామణి, ఏఓ నంకిశోర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో పంట నమోదు జాబితా



బెణికల్లు ఆర్బీకేలో మాట్లాడుతున్న ఏఓ శ్రవణ్‌కుమార్

కణేకల్లు: పంట నమోదుకు సంబంధించి రైతుల జాబితాను అన్నీ ఆర్బీకేల్లో ప్రదర్శించామని.. తప్పులుంటే వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకోరావాలని ఏఓ శ్రవణ్‌కుమార్ సూచించారు. మండలంలోని బెణికల్లు, జక్కలవడికి, గెనిగెర గ్రామాల్లో శనివారం రాయదుర్గం ఏడీఏ లక్ష్మానాయక్‌తో కలసి పంట నమోదు జాబితాను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జేజేటీ ప్రభాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్



కణేకల్లు: మండలంలోని మాల్యం గ్రామంలో టీడీపీ నాయకుడు నరేష్ ట్రాక్టర్‌ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఈయన వేదవతి హగిరి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ దందా చేస్తున్నాడు. శనివారం ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు అక్కడికెళ్లిన పోలీసులు ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించి రూ.10 వేలు జరిమానా విధించారు.

నేడు వాల్మీకి మహర్షి జయంత్యుత్సవం

కళ్యాణదుర్గం: పట్టణంలో ఆదివారం వాల్మీకి జయంత్యుత్సవం నిర్వహించనున్నట్లు వాల్మీకి సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు ములకనూరు గోవిందు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని వాల్మీకులు, ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మృతి

రాయదుర్గం రూరల్: పట్టణానికి తాగునీరందించే వైఎస్సార్ తాగునీటి పథకంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మండలంలోని టి.వీరాపురం గ్రామానికి చెందిన పాటిల్ లోక్‌నాథ్‌రెడ్డి (44) శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. టి.వీరాపురం పంప్ హౌస్ వద్ద కూర్చున్న ఆయన గుండెపోటుతో కిందకు పడిపోగా తోటి ఉద్యోగులు వెంటనే కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. ఉద్యోగులు, కుటుంబసభ్యులు లోక్‌నాథ్‌రెడ్డిని హుటాహుటిన ఆటోలో రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అతడికి భార్య లావణ్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మున్సిపల్ వాటర్ విభాగం ఉద్యోగులు ఆస్పత్రికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం

బ్రహ్మసముద్రం: 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం పేదలకు వరమని ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెలిమేపల్లిలో సర్పంచ్ రంగప్ప ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం గ్రామంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీడీఓ దాసానాయక్, తహసీల్దార్ బాలకిషన్, ఎంఈఓ క్రిష్టానాయక్, ఏఓ నందకిశోర్, డాక్టర్ రాజేష్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామాంజనమ్మ, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సంజీవ, చంద్రశేఖర్, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



బ్రహ్మసముద్రం మండలం చెలిమేపల్లిలో పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న దృశ్యం



బెళుగుప్ప మండలం నరసాపురంలో పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న దృశ్యం

బెళుగుప్ప: మండలంలోని నరసాపురం గ్రామ సచివాలయ పరిధిలో శనివారం తహసీల్దార్ ఓబుళేసు పర్యవేక్షణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలో ఏర్పాటు చేసిన క్యాంపులో ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ నాగవేణి, ఎంపీటీసీ సురేష్‌తో కలసి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు మహీధర్, ప్రియాంక, కార్తీక్‌రెడ్డి, లోకేష్, రిషికేష్ సుమారు 540 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాళ్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న, జెడ్పీటీసీ మమత, సర్పంచ్‌లు రమేష్, శోభాబాయి, సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు ఘట్టప్ప, లేపాక్షి, తిమ్మరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.